RNI No: 2011 / 39606

# పబ్లిక్ టుడే

దిన పత్రిక

కడప / అన్నమయ్య

సంపుటి: 2 సంచిక: 360 బుధవారం 4 మార్చి 2026

పబ్లిషర్: రాజారెడ్డి - కసవనూరు, వెదురుకుప్పం మండలం, చిత్తూరు జిల్లా




## అర్ధరాత్రి అరెస్టులు ప్రజాస్వామ్యానికి మచ్చ

### సీఐటీయూ, ఏఐటీయూసీ నేతల ఆగ్రహం

### వెంటనే విడుదల చేసి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

అన్నమయ్య జిల్లా పబ్లిక్ టుడే రాయచోటి: మార్చ్ 03: విజయవాడ ధర్నా చౌక్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలను అర్ధరాత్రి సమయంలో పోలీసులు అరెస్టు చేయడాన్ని సీఐటీయూ, ఏఐటీయూసీ నేతలు తీవ్రంగా ఖండించారు. ఈ చర్య ప్రజాస్వామ్య హక్కులపై దాడి అని వారు అభిప్రాయపడ్డారు. మంగళవారం రాయచోటిలో నిర్వహించిన మీడియా సమావేశంలో సంఘాల నాయకులు మాట్లాడుతూ, అంగన్‌వాడీ కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా ఆందోళన చేపట్టారని తెలిపారు. ఎన్నికల సమయంలో జీతాలు పెంచుతామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం, ఇప్పుడు వారిపై నిర్బంధ చర్యలకు దిగడం దురదృష్టకరమని విమర్శించారు. మహిళా కార్మికుల పట్ల గౌరవం ఉందని చెప్పుకుంటూ, అర్ధరాత్రి అరెస్టులు చేయడం అన్యాయమని వారు మండిపడ్డారు. అంగన్‌వాడీల సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు. అరెస్టు చేసిన కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి చర్చలకు (మిగతా 2వ పేజీలో)

## వైకాపా చెత్త మీద పన్ను వేస్తే..

# మేము ఆ చెత్తనే కొంటున్నాం

### రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర చైర్మన్ పట్టాభిరామ్



తంబళ్లపల్లె ఫిబ్రవరి 3 పబ్లిక్ టుడే : నాటి వైకాపా ప్రభుత్వం చెత్త మీద పన్నువేసి చెత్త ప్రభుత్వం గా నిలవగా మా ఎన్డీఏ ప్రభుత్వం ఆ చెత్తని ప్రజలకు సేవ చేస్తున్నట్లు రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర చైర్మన్ పట్టాభిరామ్ తెలిపారు. మంగళవారం ఆయన స్వచ్ఛ ఆంధ్ర పై తంబళ్లపల్లె నియోజకవర్గం లోని అధికారులతో జరిగిన సమీక్ష లోఆయన ఆరు మండలాల ఎంపీడీవోలతో పారిశుధ్యం తో పాటు డంపింగ్ యార్డ్ ల నిర్వహణ, చెత్త సేకరణ, ఎరువుల తయారీ, స్వచ్ఛ వాహనాలపై విడివిడిగా చర్చించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేశంలోనే ఎక్కడా లేని విధంగా పారిశుద్ధ్యానికి పెద్ద పీట వేసి నెలలో ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం చేపట్టిన ఘనత ఆయనదేనన్నారు. అధికారులు అంకెల గారిడి లేకుండా చిత్తశుద్ధితో చెత్త సేకరణ పై దృష్టి సారించి స్వచ్ఛరథాల నిర్వహణ లోపం లేకుండా చూడాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 200 ప్లాస్టిక్ మేనేజ్మెంట్ యూనిట్లు, 12 వేలకు పైగా ట్రై సైకిళ్లు, 5000 స్వచ్ఛ రథాలు ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. తంబళ్లపల్లె నియోజకవర్గం లోని కురబలకోట, మొలకలచెరువు లలో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రం చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి (మిగతా 2వ పేజీలో)

# రెడ్డి సేవా సంఘం ఎన్నికల్లో డాక్టర్ నాగ దస్తగిరిరెడ్డి ప్యానెల్ ఏకపక్ష విజయం



ప్రొద్దుటూరు, మార్చి 3, పబ్లిక్ టుడే: ప్రొద్దుటూరు సంఘం నూతన అధ్యక్షుడు డాక్టర్ దాదిరెడ్డి నాగదస్తగిరి రెడ్డి, కార్యవర్గ సభ్యులు మంగళవారం స్థానిక యర్రగుంట్ల రోడ్డులో వున్న రెడ్ల కళ్యాణ మండపం నందు ఎన్నికల అధికారులు ప్రభాకర్ రావు, రమణారెడ్డి ల ఆధ్వర్యంలో రెడేడి సేవా సంఘం 13 మంది కార్యవర్గ సభ్యులకు 11 మంది ఏకగ్రీవంగా ఎన్నికవ్వగా, అధ్యక్షుడు, కోశాధికారి పదవులకు పోటీ నిర్వహించారు. అధ్యక్షుడి రేసులో కందుల ముని రెడ్డి, డాక్టర్ దాదిరెడ్డి నాగదస్తగిరి రెడ్డి, డాక్టర్ వై.వి. రామ ముని రెడ్డి పోటీలో నిలవగా, రామ ముని రెడ్డి వ్యక్తిగత కారణాల వల్ల పోటీ నుండి వైదొలిగినా విత్ డ్రా సమయం దాటడంతో ఎన్నికలలో అభ్యర్థిగా వున్నారు. అదేవిధంగా కోశాధికారి పదవి కోసం ఎల్.వి. రమణారెడ్డి, కొండలసూర్యనారాయణ రెడ్డి బరిలో నిలిచారు. కాగా 457 ఓట్లకు గానూ 364 ఓట్లు పోలవ్వగా, 3 ఓట్లు చెల్లనివిగా ఎన్నికల అధికారులు పరిగణించారు. ఈ నేపథ్యంలో అధ్యక్ష ఎన్నికల్లో కె. ముని రెడ్డి కి 117 ఓట్లు, డాక్టర్ దాదిరెడ్డి నాగదస్తగిరి రెడ్డి కి 239 ఓట్లు, డాక్టర్ వై.వి. రామ ముని రెడ్డి కి 5 ఓట్లు రాగా, డాక్టర్ నాగదస్తగిరి రెడ్డి 122 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అదేవిధంగా ఎల్.వి. రమణారెడ్డి కొండల సూర్యనారాయణ రెడ్డి మీద 68 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ నేపథ్యంలో నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా డాక్టర్ నాగదస్తగిరి రెడ్డి, ఉపాధ్యక్షులుగా శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి, బి.వి. సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి గా మార్తల సుధాకర్ (మిగతా 2వ పేజీలో)

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం: మంత్రి మండిపల్లి



అన్నమయ్య జిల్లా పబ్లిక్ టుడే చిన్నమండెం: మార్చ్ 03: చిన్నమండెం ప్రజలకు న్యాయం చేయడం, వారి సమస్యలను వేగంగా పరిష్కరించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం చిన్నమండెం మండలం బోరెడ్డిగారిపల్లిలోని తన స్వగృహంలో ఆయన 'ప్రజా దర్బార్' నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, సామూహిక సమస్యలను మంత్రికి విన్నవించారు. భూ సమస్యలు, పెన్షన్ అంశాలు, రేషన్ కార్డులు, రోడ్లు, తాగునీటి సమస్యలు తదితర అంశాలపై వచ్చిన అర్జీలను మంత్రి స్వయంగా స్వీకరించి, ప్రతి సమస్యను శ్రద్ధగా విన్నారు. వెంటనే సంబంధిత శాఖ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండడం, వారి వినతులను ప్రాధాన్యంగా తీసుకోవడం ప్రభుత్వం పాటిస్తున్న విధానమని మంత్రి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మంత్రిని ప్రజలు దుశ్శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.



## పంచాయితీ ఇంటి పన్నులు సకాలంలో చెల్లించండి

రామసముద్రం. మార్చ్ 3 పబ్లిక్ టుడే మండలం చొక్కండ్లపల్లి గ్రామపంచాయతీ బిక్కింవారిపల్లి గ్రామం నందు ఇంటి పనులు పంచాయతీ కార్యదర్శి వసూలు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆకస్మిక తనిఖీ చేసి ఇంటి పనులు వసూలు చేస్తున్నది పరిశీలించడం అయినది అని అన్నారు. అలాగే మూగవాడి గ్రామ పంచాయతీ,గొల్లపల్లి గ్రామం నందు స్వర్ణ పంచాయతీ పోర్టల్ నందు ఇంటి పన్ను వసూలు కొరకు డిప్యూటీ ఎంపీడీవో గఫూర్ మరియు పంచాయతీ అభివృద్ధి అధికారి విష్ణువర్ధన్ పంచాయతీ కార్యదర్శి భాను మూర్తి పాల్గొనడం జరిగింది.

## మాజీ మంత్రి జోగి రమేష్‌ను పరామర్శించిన శ్రీకాంత్‌రెడ్డి

అన్నమయ్య జిల్లా పబ్లిక్ టుడే రాయచోటి: మార్చ్ 03: ఇబ్రహీంపట్నం: మాజీ మంత్రి జోగి రమేష్ నివాసంపై ఇటీవల జరిగిన దాడి ఘటన నేపథ్యంలో మంగళవారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా జోగి రమేష్‌తో పాటు ఆయన సోదరుడు రాము, కుమారుడు రాజీవ్‌లను కలిసి సంఘటనపై వివరాలు తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.అనంతరం స్థానిక నాయకులతో సమావేశమై ప్రస్తుత పరిస్థితులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆవుల మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## రెడ్డి సేవా సంఘం ఎన్నికల్లో డాక్టర్ నాగ దస్తగిరిరెడ్డి ప్యానెల్ ఏకపక్ష విజయం

**(1వ పేజీ తరువాయి)**రెడ్డి, కోశాధికారి గా ఎల్.వి. రమణారెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శిగా అట్ల నరసింహారెడ్డి, సహ కార్యదర్శులుగా కొవ్వూరు రమేష్ రెడ్డి, గంగిరెడ్డి మాదవరెడ్డి, కార్యవర్గ సభ్యులు గా గంగిరెడ్డి రామ సుబ్బారెడ్డి, జి. రాజగోపాల్ రెడ్డి, బసిరెడ్డి ప్రసాద్ రెడ్డి, సాకం నాగేశ్వర రెడ్డి, బండి ఆత్మకూరు వెంకట్రామిరెడ్డి7 ఎన్నికయ్యారు. ఎన్నికల అనంతరం వారు మాట్లాడుతూ 2002 లో సంఘం ఏర్పాటు చేసిన నాటి నుండి కళ్యాణ మండపం ఏర్పాటు చేయాలని యోచించి, 2007 లో నిర్మించామని, నాటి నుండి నేటి వరకు తమకు సంఘ సభ్యుల, దాతల సహకారం మరువలేనిదన్నారు. ప్రస్తుతం నూతన కార్యవర్గం సంఘం అభ్యున్నతికి, కళ్యాణ మండపం అభివృద్ధికి కృషి చేస్తామని వివరించారు. తాము గతంలో తెలిపిన విధంగా 6 నెలల లోపు కళ్యాణ మండపం లో సెంట్రల్ ఏసీ, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. త్వరలో వైద్య శిబిరాలు, రైతుల సమస్యల పరిష్కారానికి, ఇతర వర్గాల వారి అభ్యున్నతికి కార్యక్రమాలు నిర్వహిస్తామని వివరించారు.

## వైకాపా చెత్త మీద పన్ను వేస్తే మేము ఆ చెత్త నే కొంటున్నాం

**(1వ పేజీ తరువాయి)** చేస్తున్న లక్ష్యసాధనకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. గ్రామాలలో టాయిలెట్లు, కమ్యూనిటీ టాయిలెట్ల నిర్మాణానికి ఎన్ని నిధులైన అందుబాటులో ఉన్నాయని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ద్వారా మంజూరు చేయించుకుని నిర్మించాలన్నారు. పంచాయతీల అభివృద్ధికి పన్నులు వసూళ్లతో పాటు గ్రామాల అభివృద్ధికి సమిష్టి కృషి చేయాలని సూచించారు. గత ప్రభుత్వం పారిశుద్యం పై నిర్లక్ష్యం వహించిందని నేడు ఎన్డీఏ పాలనలో స్వచ్ఛ ఆంధ్ర కు ప్రాధాన్యతనిచ్చి పల్లె సీమలు పర్యావరణ పరిరక్షణ తో అభివృద్ధి చెందడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. పారిశుద్ధ్యం తో పాటు తాగునీటి సమస్యలు, మౌలిక సదుపాయాలపై నాయకులు అధికారుల సమన్వయంతో అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ రాధమ్మ, డి ఎల్ పి ఓ నాగరాజు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సతీష్ కుమార్, డి ఈ చంద్రశేఖర్ రెడ్డి, ఏఈ వినోద్ కుమార్ ఆరు మండలాల ఎంపీడీవోలు, అన్ని శాఖల అధికారులు, అధికార పార్టీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

### స్వచ్ఛ రథాన్ని ప్రారంభించిన కొమ్మిరెడ్డి

రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర చైర్మన్ కొమ్మిరెడ్డి పట్టాభిరామ్ తంబళ్లపల్లెలో పురుషోత్తం ఏర్పాటుచేసిన స్వచ్ఛరథాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ స్వచ్ఛరథం ద్వారా సేకరించిన ప్లాస్టిక్, తడి పొడి చెత్త సేకరించి అందుకు సరిపడా సరుకుల రూపంలో ప్రజలకు అందించాలని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికారులు సహకరించాలని సూచించారు.



## అర్ధరాత్రి అరెస్టులు ప్రజాస్వామ్యానికి మచ్చ

**(1వ పేజీ తరువాయి)**ఆహ్వానించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సకాలంలో పన్నులు చెల్లించి గ్రామాల అభివృద్ధికి సహకరించండి

చెన్నూరు: మార్చి 3: పబ్లిక్ టుడే: మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో ప్రజలు పన్నులు సకాలంలో చెల్లించి ఆయా గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ఎంపీడీవో బి.కిరణ్ మోహన్రావు కోరారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు 100% పన్నుల వసూళ్ల లక్ష్యంలో భాగంగా సోమవారం రోజు మండలఅభివృద్ధి అధికారి, డిప్యూటీ ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శులు ,సిబ్బంది కలిసి చెన్నూరు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ అన్ని గ్రామపంచాయతీలలో ప్రభుత్వం నిర్దేశించిన విధంగా టాక్స్ మరియు నాన్ టాక్స్ వసూళ్లు నిర్వహించబడుతున్నాయని చెప్పారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావాలంటే గ్రామాలకు మౌలిక వస్తువులు సంపూర్ణంగా చేకూర్చాలన్న పన్నుల వసూలు 100% పూర్తయినప్పుడే సమకూర్తాయని వివరించారు. గ్రామపంచాయతీ




సిబ్బందిగృహ, నీటి పన్నులు, వ్యాపార లైసెన్స్ ఫీజులు, ఇంటింటికీ వెళ్లి వసూలు చేస్తున్నారని తెలియజేశారు.కావున ప్రతి గ్రామంలోని ప్రజలు పంచాయితీ పన్నులును ఉపయోగించుకునే ప్రతి పౌరుడు బాధ్యతతో పన్నులు సమయానికి చెల్లించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. గ్రామాలలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ ,కాలువల శుభ్రత, మౌలిక వసతుల అభివృద్ధి వంటి పనుల్లో పంచాయతీల కొచ్చే ఆదాయంతోనే కొనసాగుతాయని చెప్పారు. అలాగే గ్రామ సర్పంచులు , వార్డు సభ్యులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పంచాయతీ సిబ్బందికి సహకరించి వసూళ్ల సాఫీగా జరిగేలా పన్నులు చెల్లించాలని కోరారు. ఇలా జరిగినప్పుడే చెన్నూరు మండలంలోని అన్ని గ్రామపంచాయతీలు ఆర్థికంగా బలోపేతం చెంది అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా చెన్నూరు గ్రామపంచాయతీలోని 14 వ వార్డులో ప్రత్యక్షంగా అధికారులు పన్నులు వసూలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రామచంద్రారెడ్డి,చెన్నూరు గ్రామపంచాయతీ సిబ్బంది సుదర్శన్ రెడ్డి,నాగరాజా,అసిత్తయ, చంద్రమోహన్ ,కమలాపురం మండల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డెలివరీ బాయ్ దిలీప్ కుటుంబానికి న్యాయం చేయాలి

### జనసేన పార్టీ మండల అధ్యక్షుడు శీలంశెట్టి లక్ష్మయ్య డిమాండ్

కాశినాయన (పబ్లిక్ టుడే) మార్చి 3: కాశినాయన మండలం గంగనపల్లి గ్రామానికి చెందిన కందుల దిలీప్ అమెజాన్, ఫ్లిప్కార్ట్ డెలివరీ బాయ్‌గా పనిచేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. దాదాపు పది రోజుల క్రితం గుర్తుతెలియని దుండగులు దిలీప్‌పై పెట్రోల్ పోసి నిప్పంటించిన దారుణ ఘటన స్థానికంగా కలకలం రేపింది. తీవ్రంగా గాయపడిన దిలీప్‌ను తొలుత పోరుమామిళ్ల ప్రభుత్వాసుపత్రికి, అక్కడి నుంచి కడప =×మీా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో తిరుపతికి మార్చినా... ప్రాణాలు నిలబెట్టలేక సోమవారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకురాగానే గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

మార్చి రెండవ తేదీన "దిలీప్‌కు న్యాయం జరగలేదు" అంటూ ఎమ్మార్పీఎస్ నాయకులు, కుటుంబ సభ్యులు పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ ఎదుట శవాన్ని ఉంచి ఎమ్మార్పీఎస్ నాయకులు వారి బంధువులు నిరసన వ్యక్తం చేసారు.

ఈ ఘటనపై పోరుమామిళ్ల మండల జనసేన అధ్యక్షుడు శీలంశెట్టి లక్ష్మయ్య తీవ్రంగా స్పందించారు. "కూలీగా పనిచేసే యువకుడిపై పెట్రోల్ పోసి నిప్పంటించడం అమానుషం. దిలీప్ కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఆర్థిక భరోసా కల్పించాలి. ఈ నేరానికి పాల్పడ్డ దోషులను కఠినంగా శిక్షించి, మళ్లీ ఇలాంటి ఘటనలకు పాల్పడాలంటే భయపడేలా చర్యలు తీసుకోవాలి" అని చట్టం అందరికీ సమానమే అని గుర్తు చేశారు. దిలీప్ హత్య కేసులో ఇప్పటివరకు నిందితులను



పట్టుకోకపోవడంపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని లక్ష్మయ్య డిమాండ్ చేస్తున్నారు.

## అడవికి నిప్పు.. మానవాళికి ముప్పు

ములకలచెరువు. పబ్లిక్ టుడే: మండలంలోని పెద్దపాలెం గ్రామపంచాయతీ, అంగజాల వారి పల్లిలో మంగళవారం గ్రామస్తులకు అటవీ శాఖ అధికారులు అవగాహన సదస్సు కల్పించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారి ముబీన్ తాజ్ మాట్లాడుతూ అడవులకు నిప్పు పెట్టడం చట్టపరమైన చర్య అన్నారు. అంతేకాకుండా అడవులకు నిప్పు పెడితే వెంటనే అటవీ శాఖ అధికారులకు గానీ, అగ్నిమాపక సిబ్బందికి గాని వెంటనే సమాచారం ఇవ్వాలని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది, మరియు అగ్నిమాపక సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.





## గోటూరు వద్ద వరుస రోడ్డు ప్రమాదాలు.. ఇద్దరికి గాయాలు!

వల్లూరు, మార్చి 3, పబ్లిక్ టుడే: కడప–తాడిపత్రి జాతీయ రహదారిపై వల్లూరు మండల పరిధిలోని గోటూరు పెట్రోల్ బంక్ వద్ద మంగళవారం సాయంత్రం రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి.

సాయంత్రం 4 గంటల సమయంలో కడప వైపు వెళ్తున్న రోడ్ రోలర్‌ను వెనుక నుండి వేగంగా వచ్చిన రాళ్ల ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో రోడ్ రోలర్ పక్కకు జారిపోగా, ట్రాక్టర్ ముందు భాగం దెబ్బతింది. దీంతో ఆ మార్గంలో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. అనంతరం సాయంత్రం 6 గంటల సమయంలో అదే ప్రాంతంలో మరో ప్రమాదం జరిగింది. కడపలో ఓ ఎంగేజ్‌మెంట్‌కు హాజరై స్వగ్రామం ఎర్రగుంట్ల మండలం నిర్జీకి బైక్‌పై తిరిగి వెళు_న్న యువకులను వెనుక నుంచి వచ్చిన కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు యువకులకు గాయాలు కాగా, స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ ద్వారా కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేసి, ప్రమాదానికి గల కారణాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యాశాఖ మంత్రిని మార్చమని చెప్పే హక్కు ఎవరికీ లేదు

### జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాదెండ్ల బాబ్జి



ప్రొద్దుటూరు,మార్చి 3, పబ్లిక్ టుడే : రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి మరియు విద్య పౌర గ్రంథాలయ శాఖ మంత్రి నారా లోకేష్ ను మార్చాలన్న గ్రంథాలయ సంస్థ పెన్షనర్ల సంఘం విజ్ఞప్తిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు విద్యాశాఖ మంత్రిని మార్చే హక్కు మనకు ఎవరికి లేదని రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థల ప్రధాన కార్యదర్శి నాదెండ్ల బాబ్జి పేర్కొన్నారు. మంగళవారం ఆయన ప్రముఖ దినపత్రికలలో ప్రచురితమైన విద్యాశాఖ మంత్రిని మార్చాలని విజ్ఞప్తి అనే పత్రికా ప్రకటనను తీవ్రంగా ఖండిస్తూ పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలోని గ్రంథాలయ సంస్థల అభివృద్ధికి మంత్రి నారా లోకేష్ విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగానే గత కొన్ని రోజుల క్రితం మానవ వనరుల అభివృద్ధి మరియు విద్య పౌర గ్రంథాలయ శాఖ మంత్రి చేతుల మీదుగా మంగళగిరిలో మోడల్ లైబ్రరీని ప్రారంభించారని తెలిపారు. త్వరలోనే ప్రపంచ స్థాయిలో ఉండే విధంగా అధునాతన నూతన రాష్ట్ర కేంద్ర గ్రంథాలయం ను నిర్మించడానికి ఉన్నత అధికారులతో సమావేశమై 100 కోట్ల రూపాయల పైబడి మొత్తాన్ని కేటాయించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.

అంతేకాకుండా ప్రతి నియోజకవర్గంలో ఒక మోడల్ లైబ్రరీ ఏర్పాటు చేస్తామని మంత్రి నారా లోకే ష్ హామీ ఇచ్చారని తెలిపారు రోజువారి లైబ్రరీ సెస్ వసూలు కొరకు సంబంధిత అధికారులకు విద్యాశాఖ మంత్రి ఆదేశాలు జారీ చేశారని అన్నారు. దీంతో ప్రస్తుతం లైబ్రరీస్ నిధులు పెరగడం ఆరంభించాయని అన్నారు మార్చి తర్వాత పంచాయతీల నుండి రోజువారి ఆన్లైన్లో జిల్లా గ్రంథాలయ సంస్థ నిధులకు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు సంబంధిత అధికారుల ద్వారా సమాచారం ఉందన్నారు.

వాస్తవంగా ఉద్యోగులకు పెన్షనర్లు కేటాయించవలసిన జీతాలు పెన్షన్ల కొరకు బడ్జెట్లో తక్కువ నిధులు కేటాయిస్తున్నారన్నారు ఏపీ రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం ఇప్పటికే బడ్జెట్ పెంపు విషయంపై విద్యామంత్రిని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ కోటేశ్వరరావును డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీ వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు ఉద్యోగులు కానీ పెన్షనర్లు గాని నిధుల గురించి మాట్లాడలే తప్ప విద్యామంత్రి నారా లోకేష్ ను తొలగించే హక్కు మనకు లేదని ఈ సందర్భంగా పెన్షనర్ల సంఘం కు తెలిపారు. విద్యామంత్రిని మార్చాలన్న విజ్ఞప్తిని వెంటనే వెనక్కు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## పట్టాభిరామ్‌కు టిడిపి ఇరువర్గాల విన్నపాలతో ఉక్కిరిబిక్కిరి



తంబళ్లపల్లె ఫిబ్రవరి 3 పబ్లిక్ టుడే : తంబళ్లపల్లె నియోజకవర్గం లోని ఆరు మండలాల కు చెందిన టిడిపి నాయకులు మంగళవారం కోర్టు వద్దకు హాజరైె కోర్టు బయట ఇరు వర్గాల నాయకులు రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర చైర్మన్ కొమ్మిరెడ్డి పట్టాభిరామ్ కు తమ విన్నపాలతో ఉక్కిరిబిక్కిరి చేశారు. ఇరు వర్గాల నాయకులు ఆయనను పూలమాలలు, దుశ్శాలవులు, పూల బొకేలతో ప్రసన్నం చేసుకోవడానికి పోటీలు పడ్డారు. ఓవర్గం తంబళ్లపల్లె ఇన్చార్జిగా జి శంకర్ యాదవ్ ను కొనసాగించాలని కోరుతుండగా మరో వర్గం జి.శంకర్ యాదవ్ కు ఇన్చార్జి పదవి ఇవ్వరాదని ఏకంగా వినతిపత్రం ఇచ్చారు. ఇరువర్గాల విన్నపాలతో పట్టాభిరామ్ ఏం సమాధానం చెప్పాలో అర్థం కాక ఇరువర్గాలకు సరేలే చూద్దాంలే ఇరు వర్గాల విన్నపాలను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని సముదాయించి తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ గల పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయం పాటించాలని సూచించారు. అధిష్టానం తంబళ్లపల్లె నియోజకవర్గం ఇన్చార్జి విషయంలో సరైన నిర్ణయం తీసుకుంటారని ఇందులో సందేహం లేదని హామీ ఇచ్చారు.



## తంబళ్లపల్లె కోర్టుకు హాజరైన పట్టాభిరామ్

తంబళ్లపల్లె ఫిబ్రవరి 3 పబ్లిక్ టుడే : మంగళవారం తంబళ్లపల్లె జూనియర్ సివిల్ కోర్టుకు రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర చైర్మన్ కొమ్మిరెడ్డి పట్టాభిరామ్ హాజరయ్యారు. 2023లో ఓ టీవీ డిబేట్లో అప్పటి వైకాపా ప్రభుత్వంతో పాటు నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకుగాను అప్పట్లో తంబళ్లపల్లె వైకాపా నాయకులు పరువు నష్టం పై కోర్టులోదావా వేశారు. ఆ కేసు నిమిత్తం మంగళవారం ఆయన తంబళ్లపల్లె కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి పెద్ద ఎత్తున టిడిపి, కూటమి నాయకులు, కార్యకర్తలు హాజరైె ఆయనకు సంఘీభావం తెలిపారు. కోర్టు బయట పట్టాభిరామ్ కు ఘనంగా సన్మానించి కూటమి ప్రభుత్వం వర్ధిల్లాలి నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా కోర్టు వద్ద ఎస్సై అనిల్ కుమార్ సారథ్యంలో బందోబస్తు నిర్వహించారు.

## ఇంటి పన్ను వసూళ్లపై అధికారుల ఫీల్డ్ విజిట్

కడప జిల్లా పబ్లిక్ టుడే సుండుపల్లి: మార్చ్ 03: సుండుపల్లి మండలంలో ఇంటి పన్ను, నీటి పన్ను వసూళ్లు త్వరితగతిన పూర్తి చేయాలని అధికార యంత్రాంగం చర్యలు ప్రారంభించింది. ఈ మేరకు డివిజనల్ పంచాయతీ అధికారి మస్తాన్వలి, ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో కలిసి పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్ మరియు సిబ్బందితో కలిసి పన్ను వసూళ్లపై ఫీల్డ్ విజిట్ నిర్వహించారు.గ్రామాల్లో టాక్స్ వసూళ్ల ప్రక్రియను పరిశీలించిన అధికారులు, ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు పన్నుల వసూళ్లు కీలకమని తెలిపారు. మండల ప్రజలందరూ మార్చి 15లోపు ఇంటి పన్ను మరియు నీటి పన్ను 100 శాతం చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.



## టపాకాయల గోడౌన్ల తనిఖీ

కె.వి పల్లి, మార్చి 3, పబ్లిక్ టుడే: కె.వి.పల్లి మండలంలోని టెంపరరీ లైసెన్స్ కలిగిన టపాకాయల గోడౌన్లను కె.వి.పల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి. వెంకట శివకుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోడౌన్లలో టపాకాయలు నిల్వ ఉంచకపోవడం గమనించారు. లైసెన్స్ నిబంధనలకు అనుగుణంగా మాత్రమే టపాకాయలను నిల్వ ఉంచాలని, భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఎస్ఐ నిర్వాహకులకు సూచనలు జారీ చేశారు. అనుమతులు ఉన్నప్పటికీ నియమావళి ప్రకారం వ్యవహరించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల భద్రత దృష్ట్యా పోలీసు శాఖ తరచూ తనిఖీలు నిర్వహిస్తుందని, ఎలాంటి అక్రమాలకు తావివ్వబోమని ఎస్ఐ బి. వెంకట శివకుమార్ స్పష్టం చేశారు.

# ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ ప్రతినిధులు



పీలేరు, మార్చి 3, పబ్లిక్ టుడే: తిరుమలలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీల రాష్ట్ర నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి కీలక అంశాలపై చర్చించారు.

నేడు తిరుమలకు విచ్చేసిన బొజ్జి రెడ్డిను ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీల రాష్ట్ర అధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. రాజ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ బాణావత్ మునీంద్ర నాయక్‌లు కలిసి బొకే అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, అలాగే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం సకాలంలో అందడం లేదని వివరించి త్వరితగతిన మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై చైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ, రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారీగా అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ఎస్సీ, ఎస్టీ ప్రజలకు సక్రమంగా అందేలా కృషి చేస్తానన్నారు. సమీక్షల్లో తలెత్తే ప్రధాన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు.

# బీసీల ఐక్యతను చాటుదాం

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు వై నాగేశ్వరరావు యాదవ్

తిరుపతి ప్రెస్ క్లబ్ పబ్లిక్ టుడే మార్చి 3: ఉమ్మడి జిల్లాలలోని బీసీలను కలుపుకొని,బీసీ కులాల అన్నిటిని ఏకతాటిపైకి తీసుకురావడానికి జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో “హలో బిసి చలో తిరుపతి”కార్యక్రమం తిరుచానూర్ రోడ్డు లోని తాజ్ హోటల్ ప్రక్కన ట్వింకిల్ హోం స్టే వద్ద మీటింగ్ హాలు నందు నిర్వహిస్తున్నట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వై నాగేశ్వరరావు యాదవ్ మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో చెప్పారు.ఈ కార్యక్రమం వై నాగేశ్వరరావు యాదవ్ అధ్యక్షతన ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2:30 వరకు జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ నాయకులు ఆర్ కృష్ణయ్య,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రూకాలమ్మ, హాజరుకానున్నారని పేర్కొన్నారు.నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేయడం జరిగిందని,రాజకీయపరంగా కొన్ని హక్కులు,సంస్కరణలు వచ్చాయని అన్నారు. జనాభా ప్రతిపదికన స్థానిక ఎన్నికలకు ముందు కులగణన చేసిన తర్వాత రాజకీయంగా సీట్లు కేటాయించాలని కోరారు.మహిళా బిల్లు,బీసీ ఉద్యోగులకు రాజకీయ రిజర్వేషన్లు,బీసీ రక్షణ చట్టం, వంటి కార్యక్రమాలకు గాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖమంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు. బీసీలకు ఇచ్చిన హామీలను అన్నిటిని నెరవేర్చాలని,లేని పక్షంలో గ్రామస్థాయి నుండి ఢిల్లీ స్థాయి వరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం పోరాటం చేస్తుందని పేర్కొన్నారు.జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్నాథం మాట్లాడుతూ జిల్లాల విభజన తర్వాత బీసీ కులాలు విడిపోయాయని,వారందరిని ఏకతాటిపైకి తీసుకురావడానికి,ఆర్థికంగా రాజకీయంగా తోడ్పాటును అందించడానికి,అలోబిసి చలో తిరుపతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు హాజరవుతారని,బిసి కులాలు,మహిళలు, విద్యార్థులు,అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో జాతీయ అధ్యక్షులు వై నాగేశ్వరరావు యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్నాథం,జిల్లా అధ్యక్షులు అమర్నాథ్,రమణ రాజు తదితరులు పాల్గొన్నారు.








# అంగరంగ వైభవంగా శ్రీ చంద్ర శేఖర స్వామి రథోత్సవం

రామసముద్రం, మార్చ్ 3 పబ్లిక్ టుడే . మండల కేంద్రంలోని దిగవపేటలో వెలసి ఉన్న శ్రీ చంద్ర శేఖర స్వామి ఆలయం నందు అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు.అందులో భాగంగా మంగళవారం ఉదయం వేదమంత్రాలు నడుమ శ్రీ పార్వతి సమేత శ్రీ చంద్రశేఖర స్వామి వారి రథోత్సవం కన్నుల పండుగ జరిగింది. ఆలయము నుండి స్వామివారి రథోత్సవం పూర్వీధులలో స్వామి వారు విహరించారు. స్వామివారికి మహిళలు కర్పూర హారతులతో మొక్కలు తీర్చుకున్నారు.గ్రహణం సందర్భంగా స్వామివారు మధ్యాహ్నం 12 గంటలకే యథాస్థానంకు చేరారు. మరలా తిరిగి ఎనిమిది గంటలకు నిత్య హోమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు బాలాస్వామి,రాజ స్వామి,రవి స్వామి,లోకనాథ్ స్వామి,మల్లికార్జున స్వామి,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు.

## నూతన ఆలయ మహా కుంబాభిషేకంకు ఆహ్వానం

తిరుపతి రూరల్ పబ్లిక్ టుడే; తిరుపతి రూరల్ మండలం గాంధీపురం పంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించిన శ్రీ కామాక్షి సమేత అగస్త్యేశ్వరస్వామి వార్ల ఆలయ మహా కుంబాభిషేకం, నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంకు హాజరు కావాలని ఆలయ నిర్వాహకులు చెవిరెడ్డి కుటుంబ సభ్యులకు ఆహ్వానం పలికారు. తుమ్మలగుంటలోని చెవిరెడ్డి నివాసానికి మంగళవారం చేరుకున్న గాంధీపురం మాజీ సర్పంచ్ శెల్వం, పలువురు గ్రామస్తులు రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. బుధవారం నుంచి శుక్రవారం వరకు మూడు రోజుల పాటు ఆలయం వద్ద పూజా కార్యక్రమాలు జరుగుతాయని, శుక్రవారం ఉదయం 8గంటలకు ఆలయ మహా కుంబాభిషేకం జరుగుతుందని వివరించారు. ఆ కార్యక్రమంలో తప్పక హాజరు కావాలని కోరారు. అలాగే అక్కడే వున్న ఎంపీపీ విడదల మాదవరెడ్డితో పాటు వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర నాయకులు ఉపేంద్రరెడ్డి, భానుకుమార్‌రెడ్డిలను కూడా ఆహ్వానించారు.